ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 14 జనవరి , 2025 | పేజీలు :06

## శ్రీగోదారంగనాయకస్వామికి ఎమ్మెల్యే పూజలు



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని లింగాపూర్ గ్రామంలో శ్రీగోదారంగ నాయకస్వామి ధనుర్మాస మహోత్సవ పూజలను సోమవారం నిర్వహించారు. శ్రీగోదాదేవి రంగ నాథస్వామి ఉత్సవ విగ్రహాలకు కల్యాణం జరిపారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ పూజల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జగన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## షాపింగ్ కాంప్లెక్స్ పనుల పరిశీలన

**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం రైల్వేస్టేషన్ ఎదుట పట్టణ ప్రగతి నిధులు రూ.20 లక్షలతో చేపడ్తున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ సోమవారం పరిశీలించారు. భవన నిర్మాణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యతతో సకాలంలో పనులు పూర్తి చేయాలన్నారు. ఈ షాపింగ్ కాంప్లెక్స్ కోసం మరో రూ.30 లక్షలు టెండర్ కానుందని త్వరలో ఆ పనులు కూడ ప్రారంభిస్తామన్నారు. దుకాణ సముదాయంలో స్థానిక వ్యాపారులకు ఉపాధి





అవకాశాలు కల్పిస్తామన్నారు. రామగుండం పట్టణంలో త్వరలో విద్యుత్తు కేంద్రం ఏర్పాటు కానున్నదని, పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. అంతర్గాం, పాలకుర్తి మండలాల్లోని గ్రామాల్లో దెబ్బతిన్న రహదారుల మరమ్మతులకు రూ.15 కోట్లు నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కన్నూరి సతీష్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దీటి బాలరాజు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవంలో పోచారం

**ప్రజాపక్షం / బాన్సువాడ :**బీర్కూర్ మండలంలోని గ్రామ శివారులోగల తెలంగాణ తిరుమల దేవస్తానంలో దనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొని పల్లకి మోశారు. కార్యక్రమంలో పోచారం శంభురెడ్డి, ఆలయ కమిటి సభ్యులు, స్తానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



### పాలకుర్తి ఎత్తిపోతలతో
## సాగు భూములకు నీరు

**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలోని సాగు భూములకు ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా నీరు అందించేందుకు అతి త్వరలో పాలకుర్తి ఎత్తిపోతల పథకానికి పరిపాలన మంజూరు రానున్నట్లు రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ తెలిపారు. సోమవారం పాలకుర్తి మండలంలోని బసంత్‌నగర్ ఎయిర్‌పోర్టు స్ట్రిప్ మైదానంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలస్థాయి ముగ్గులు, క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మక్కన్‌సింగ్, ఆయన సతిమణీ మనాలి ఠాకూర్‌లు హాజరయ్యారు. సుమారు రూ.250 కోట్లతో కుక్కలగూడూర్ బండలవాగు ప్రాజెక్టు పూర్తయిందని త్వరలో దీనిని మంత్రులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన మహిళలకు, యువకులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



### పల్లెదవాఖాన
## పరిసరాల శుభ్రత




**ప్రజాపక్షం /రామకృష్ణాపూర్:**పన్నులపై ఉన్న శ్రద్ధ పరిశుభ్రతపై లేకపాయే అనే వార్త కథనం ఈనెల 10వ తేదీన ప్రజాపక్షం దినపత్రికలో ప్రచురించడం జరిగింది. వార్త కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు పల్లె దవాఖాన పరిసరాలను పరిశుభ్రం చేసి ప్రజల సౌకర్యార్థం వసతుల కల్పనకు ముందుకు వచ్చారు. ప్రజల సమస్యలపై అక్షర గళం ఎత్తిన ప్రజాపక్షం పట్టణంలోని మరిన్ని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని కోరారు. పల్లె దవాఖాన సౌకర్యాలపై వార్త కథనం అందించినందుకు ప్రజాపక్షం దినపత్రిక యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు

# ఆలయ ముఖ ద్వారానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/ రెబ్బెన :** రెబ్బెన మండలం గంగాపూర్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ముఖ ద్వారానికి సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెబ్బెన మండల కేంద్రంలో నాలుగు వరుసల రోడ్డు కారణంగా గంగాపూర్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర దేవాలయానికి వెళ్లే దారిలో ఉన్న ముఖద్వారం ఇరుకుగా మారడంతో దానిని నూత నంగా నిర్మించేందుకు డిబిఎల్ కంపెనీ 10 లక్షల రూపాయలు కేటాయించారు. అట్టి నిధులతో నూత



నంగా నిర్మించే శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ముఖ ద్వారానికి ఆసిఫాబాద్ ఎంఎల్ఎ కోవ లక్ష్మి తో కలిసి మంత్రి సీతక్క భూమి పూజ నిర్వహించారు. పనిలో నాణ్యత ఉండాలని, త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. మంత్రి సీతక్క పర్యటన సందర్భంగా ఆసిఫాబాద్ అడిషనల్ ఎస్‌పి చిత్త రంజన్ ఆధ్వర్యంలో రెబ్బెన సిఐ స్వామి, ఎస్ఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి దండ విఠల్, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అసిస్టెంట్ కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విశ్వప్రసాద్ రావు తోపాటు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికుల క్యాలెండర్ ఆవిష్కరణ




**ప్రజాపక్షం/జన్నారం:** గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి గల్ఫ్ కార్మిక సంక్షేమ సమితి చేస్తున్న సేవలు అభినందనీయమని జన్నారం ఎస్ఐ రాజవర్ధన్ అన్నారు. సోమవారం జన్నారం మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్‌లో రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి క్యాలెండర్‌ను ఎస్ఐ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు సమితి అండగా ఉండి చేస్తున్న కార్యక్రమాలు హర్షనీయమన్నారు. ఈ క్యాలెండర్ ద్వారా గల్ఫ్ కార్మికుల ఐక్యత, వారి కుటుంబాలకు భరోసా అనే సమాచారం అందించబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కానిస్టేబుల్ కొత్తపెల్లి భాస్కర్, లింగన్న, కమిటీ సభ్యులు, సేపూరి గోపాల్, శివనూరి శ్రీనివాస్, ఉప్పు భూమారెడ్డి, గోనె గట్టయ్య, పాల్గొన్నారు..

## మాజీ ఎంఎల్ఎ కోనేరు కోనప్ప చిత్ర పటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/పెంచికల్ పేట్:** మండలంలోని ఎర్రగుంట గ్రామస్తులు మాజీ ఎంఎల్ఎ కోనేరు కొనప్ప చిత్రపటానికి సోమవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఎల్ఎ పదవిలో ఉన్నప్పుడు గ్రామానికి బిటి రోడ్డు, బ్రిడ్జి మంజూరు చేయడం జరిగిందని, కానీ ఎన్నికలు రావడంతో నియమావళి అమలులో ఉండటం వలన అధికారులు పనులు నిలిపివేయడం జరిగిందని, ఎన్నికల అనంతరం వెంటనే పనులు మొదలుపెట్టి రోడ్డు నిర్మాణం పూర్తి చేయడంతో వారి ఎన్నో సంవత్సరాల కలను సహకారం చేసిన మాజీ ఎంఎల్ఎకు ఋణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ, మండల ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

## నందిపేట్ నుంచి కుంభమేళాకు

**ప్రజాపక్షం/నందిపేట్:** నందిపేట్ మండలం నుంచి వివిధ గ్రామాల నుంచి చాలా మంది భక్తులు ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో సోమవారం పుష్కర స్నానం చేయటానికి కారు, ఇతర వాహనాల్లో, రైళ్లలో వెళుతున్నారు. కేదారేశ్వర ఆశ్రమం నుంచి మంగి రాములు మహరాజ్, బాలయోగి ఇతర భక్తులు అక్కడికి వచ్చే భక్తులకు అల్పాహారం, చాయి అందించటానికి వెళ్లారు. అయిలాపూర్ తదితర గ్రామాల నుంచి ఇంకా వెళుతున్నారు.

## పోటీల్లో స్నేహ సంబంధాలు మెరుగుపర్చుకోవాలి

**ప్రజాపక్షం/పెంచికల్ పేట్ :** పోటీల్లో స్నేహ సంబంధాలు బలపర్చుకోవాలని, గెలుపు ఓటములను కాకుండా పోటీ ఆవశ్యకతను గుర్తించి క్రీడాకారులు ముందుకు వెళ్ళాలని పెంచికల్‌పేట్ ఎస్ఐ కొమురయ్య అన్నారు. సోమవారం మండలంలోని చేడ్వాయి గ్రామంలో మాజీ సర్పంచ్ సుజాత శ్రీనివాస్ ఆధ్వర్యంలో యువకులకు వాలీబాల్ టోర్నమెంట్ ఏర్పాటు చేయగా స్థానిక ఎస్ఐ కొమురయ్య ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆటలో గెలుపు ఓటములు సహజమని, క్రీడలతో యువకులకు మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సత్తయ్య, గ్రామస్తులు మల్లేశ్, గంగారాం, సత్తి, ఎస్‌కె బాబు, శ్రీనివాస్, సురేష్, వెంకటేష్, క్రీడాకారులు పాల్గొన్నారు



## ఇఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** ఇస్సాపల్లి గ్రామంలో ఈఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని రంగవల్లిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ తెలిపారు. ఆర్మూర్ పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా నిర్వహించుకునే సంక్రాంతి పండుగ యొక్క ప్రాముఖ్యత ఉట్టిపడే విధంగా, సంస్కృతి సంప్రదాయాలు ప్రతి ఒక్కరికిపట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు తెలపాలన్న ఉద్దేశంతో ఈఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇస్సాపల్లిలో గల వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో మంగళవారం ఉదయం ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి బహుమతిగా నగదు రూ. 5 వేలు, రెండవ బహుమతి రూ. 3 వేలు, మూడో బహుమతిగా రూ. 2 వేలు, కన్సోలేషన్ బహుమతిగా ఇద్దరికి రూ. 1 వెయ్యి చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇస్సాపల్లి గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమానికి న్యాయ నిర్ణేతగా అదనపు న్యాయమూర్తి దీప్తి హాజరై ముగ్గులు వేయడంలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేయడంతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందిస్తారని తెలిపారు. సమావేశంలో ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్, రాంప్రసాద్, గంగా మోహన్, సంగం అనిల్ ఉన్నారు.



## పాఠశాల విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి

**ప్రజాపక్షం/జన్నారం:** మారుతున్న కాలానికి అనుగుణంగా పాఠశాల విద్యలో మార్పులు చేసి పాఠశాల విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని ఎస్‌సి, ఎస్‌టి టీచర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జాడి రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి అతిథిగా విచ్చేసిన జాడి రాజన్న మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నమోదు క్రమంగా తగ్గుతుందని, పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రభుత్వ పాఠశాల మనుగడ, ఉపాధ్యాయుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందన్నారు. పాఠశాలల్లో నిర్వహణ లోపం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల్లో జరిగే బోధన అభ్యసన ప్రక్రియ పైన పర్యవేక్షణ కొరవడిందని, పర్యవేక్షణకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేసి నెలకొకసారి విద్యార్థుల ప్రగతి పై సమీక్షించాలన్నారు. అన్ని సామాజిక వర్గాల పిల్లలు ఒకే పాఠశాలలో చదివేలా నర్సరీ నుంచి పదవ తరగతి వరకు ఉండేలా సమీకృత గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని, ప్రతి ఏడాది రేషనలైజేషన్ ప్రక్రియ చేపట్టి విద్యార్థులు ఉన్న పాఠశాలలకు ఉపాధ్యాయులను బదిలీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు టై, బెల్టు, రెండు జతల బూట్లు, స్కూల్ బ్యాగు ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంపు అనే ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలి అని అన్నారు. సమావేశం అనంతరం కాలసూచికను ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బాధావత్ ప్రకాష్ నాయక్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాంటెంకి శ్రీనివాస్, భూక్యా రాజన్న, జిల్లా గౌరవ అధ్యక్షులు జాడి ప్రభాకర్, మండల అధ్యక్షులు తుంగూరు గోపాల్, సంఘ బాధ్యులు భూక్యా రవీందర్, దుర్గం రాజలింగం, జాడి రాజలింగం, రాజు, ధర్మయ్య, దేవ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.




## యువ సైన్యం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**ప్రజాపక్షం/పెంచికల్ పేట్:** మండలంలోని ఎలకపల్లి గ్రామంలో సోమవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంఎల్‌సి దండే విఠల్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ క్రిష్ణ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ కొమురయ్య హాజరై వారి చేతుల మీదుగా మొదటి బహుమతి అందజేసారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలకు మూడు రకాల బహుమతులు అందజేయడం జరుగుతుందని ముగ్గుల పోటీలో పాల్గొన్న 15 మంది మహిళలకు కన్సోలేషన్ బహుమతులు కూడా అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా గణపురం సుకన్య, మహిళా పోలీసు సిబ్బంది లాస్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్ గౌడ్, రాజు, మాజీ సర్పంచ్ చంద్రమౌళి, రమేష్, రామచందర్, నాగేష్, జాడి మల్లేష్, అర్జున్, సంతోష్, ఉమేష్, సాయి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మృతి

**ప్రజాపక్షం/దండేపల్లి:** దండేపల్లి మండలం కన్నెపల్లి గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి, లక్షెట్టిపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్తె రాజమల్లయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. తెలుగుదేశం పార్టీలో అంచెలంచెలుగా ఎదిగుతూ గ్రామ సర్పంచ్,ఎంపిటిసి సభ్యుడుగా, లక్సెట్టిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవులుపొంది పదవులకు వన్నె తెచ్చారు. దివంగత మాజీ ఎంఎల్ఎ గోనే హన్మంతరావుకు అత్యంత సన్నిహితుడుగా ఉంటూ మండల అభివృద్ధికి విశేషకృషి చేశారు. రాజ మల్లయ్య మృతి పట్ల వివిధ రాజకీయ పార్టీల నాయకులు తమ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి మండలానికి తీరని లోటని వాఖ్యానించారు.

## పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శిగా బచ్చ మోహన్ రావు

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్:** మంచిర్యాల జిల్లా పిఆర్‌టియు టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బచ్చ మోహన్ రావును ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఆదివారం సాయంత్రం జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగం రామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మోహన్ రావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ప్రధాన కార్యదర్శి పదవి అప్పగించిన రాష్ట్ర అధిష్ఠానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యాయులకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## అన్న ప్రసాద వితరణ

**ప్రజాపక్షం/కాసిపేట:** భోగి పండుగను పురస్కరించుకొని బెల్లంపల్లి మండలంలోని బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం కాసిపేట మిత్ర బృందం ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం చేపట్టారు. రాపర్తి పద్మా వెంకటేశం దంపతులు 50 స్టీల్ ప్లేట్లు, పూటూరి సాయికుమార్ 100 స్టీల్ గ్లాసులు దేవాలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా దాతలను దేవాలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

## రెండు బైక్ లు ఢీ.. ఇద్దరికీ గాయాలు

**ప్రజాపక్షం/కోటగిరి:** రెండు బైక్ లు ఢీకొన్నగా ఇద్దరికీ గాయాలైన ఘటన సోమవారం నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కోటగిరి మండలంలో ఎదురెదురుగా రెండు బైక్ లు ఢీ కొన్నాయి. ఈ ఘటనలో ఇరువురికీ గాయాలు అయ్యాయి. ఇందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# శ్రీశ్రీ గోదాదేవి రంగనాథ కళ్యాణ మహోత్సవం..



**ప్రజాపక్షం/ఖానాపూర్:** అనంత కోటి బ్రహ్మాండ నాయకుడు కలియుగ దైవం,శ్రీశ్రీశ్రీ గోదాదేవి రంగనాధుడి కళ్యాణం కన్నులను మిరమిట్లు గొలిపే విధం,అంగరంగ వైభవంగావేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ముత్యాల తలంబ్రాలతో ఘనంగా నిర్వహించారు.నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని శ్రీశ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో,ధనుర్మాస వ్రత మహోత్సవ కార్యక్రమాలలో భాగంగా గోదాదేవీ రంగనాదుల కళ్యాణ మహోత్సవము జరిగింది.ధనస్సుకు సూర్యుడు ప్రవేశిచన రోజు ప్రారంభమైన రోజు నుండి మకర సంక్రమణ నాడు పూర్తవుంతుదనీ వేద పండితులు వాసుదేవా శ్రీనివాసమూర్తి,సందీప్ల తెలిపారు,ఈ మాసంలో ప్రాతః కాలాన్నే సూర్యోదయం కాకముందు,భగవంతునికి పూజ,నివేదన,అర్చనలు,పూర్తయి అయితయాన్నారు.ధనుర్మాసంలో ఎవరైతే ప్రాతః కాలాన్నే పూజ చేస్తారో,వారికి వాటంతటవే కోరికలు తీరుతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కల్వకుంట్ల నారాయణ,ఆలయ కమిటీ అధ్యక్షుడు అడ్డగట్ల రాజన్న,మాజీ మంత్రి ఐకే రెడ్డి,ముఖ్య సలహాదారులు,ఓకే ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు బడ్డేపల్లి కృష్ణం రాజు,సంజీవరావు,నిమ్మల రమేష్,సుధాకర్,భీమన్న,బొంబాయి శ్రీనివాస్,లతోపాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రంగనాథ స్వామి కళ్యాణోత్సవానికి విచ్చేసిన మోహన్ రెడ్డి

**ప్రజాపక్షం/నందిపేట్ :** నందిపేట్ మండలంలోని ఖుదావన్‌పూర్ గ్రామంలో సోమవారం రంగనాథ స్వామి ఆలయంలో గోదా రంగనాథుల కళ్యాణోత్సవానికి రాష్ట్ర కో ఆపరేటివ్ లిమిటెడ్ ఛైర్మన్ డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆయనను మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంద మహిపాల్ ఇతర నాయకులు సన్మానించారు.

## పేపర్‌బాయ్స్‌కు సత్కారం

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** ప్రతి రోజు తెల్లవారు జామునే ఏ రోజు సమాచారాన్ని ఆరోజు పత్రికల ద్వారా ఇంటింటికి వెళ్ళి అందించే పేపర్‌బాయ్స్ దినోత్సవం సందర్భంగా పలువురు పేపర్ బాయ్స్‌ను మంచిర్యాల విజయం టీచర్స్ క్లబ్ సోమవారం సత్కరించింది. ప్రతిరోజు ఏ కాలమైనప్పటికి వాటిని తట్టుకుని క్రమం తప్పకుండా పత్రికలను అందించే కాలేజ్‌రోడ్ ఏరియా పేపర్‌బాయ్స్‌ను సత్కరించారు.ఈ కార్యక్రమంలో విజయం టీచర్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కాసం మల్లిఖార్జున్, నూక సురేష్, కోశాధికారి నరేందుల కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గోదాదేవి కళ్యాణం

**ప్రజాపక్షం/మంచిర్యాల:** మంచిర్యాల గోదావరి నది తీరంలోని గౌతమేశ్వర ఆలయం రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో సోమవారం ఘనంగా రంగనాథ సమేత గోదాదేవి కళ్యాణంను ఆలయ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే పౌర్ణమి సందర్భంగా ఆ తర్వాత మంచిర్యాల వాసవిక్లబ్ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను 16 జంటలతో నిర్విహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు గోపగాని శ్రీదేవి, పడకంటి శ్రీనివాస్,వంశీకృష్ణ, రాజేంద్ర ప్రసాద్, వాసవిక్లబ్ నాయకులు పాల్గొన్నారు.

## రంగవల్లి పోటీల విజేతలకు బహుమతి ప్రదానం

**ప్రజాపక్షం/మంచిర్యాలటౌన్:** మంచిర్యాల పట్టణంలోని మెడిమార్ట్ ఫార్మసి ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ఆల్ఫోర్ కళాశాలలో రంగవల్లి ముగ్గుల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ పోటీలలో మహిళలు పాల్గోని వివిధ రకాల చుక్కల ముగ్గులతో పాటు సందేశాత్మకమైన ముగ్గులను అలంకరించి అందరిని ఆకట్టుకున్నారు. విజేతలకు వెండి నాణాలను మెడిమార్ట్ అధినేత రమేష్, మహేష్, రాచర్ల చంద్రశేకర్‌లు అందేశారు.

## కోడి పందాలు చట్టరీత్య నేరం





**ప్రజాపక్షం/జైపూర్:** పండగలను ప్రజలు శాంతియుత వాతావరణంలో, ఆనందంగా జరుపుకోవాలని, పండగ పూట జూదాలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని జైపూర్ ఎస్‌హెచ్‌ఒ శ్రీధర్ అన్నారు. సోమవారం జైపూర్ మండలంలోని కిష్టపుర్ గ్రామ శివారులో సంక్రాంతి పండగ కోడి పందాలు నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు ఘటన స్థలానికి వెళ్ళగా 12 మంది యువకులు డబ్బులను పందెంగా పెట్టి కోడిపందాలు నిర్వహిస్తు పట్టుపడ్డారని తెలిపారు. పట్టుబడిన వారి వద్ద నుండి రూ. 43200ల నగదు, రెండు కార్లు, మూడు ద్విచక్ర వాహనాలు, రెండు పందెం కోళ్ళతో పాటు 8 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు.

## జాతీయస్థాయిలో వెండి పతకం..



**ప్రజాపక్షం/నేరడిగొండ:** జాతీయస్థాయి ఎంపికలో 21వ జోన్ లో మెదక్ జిల్లాలో నిర్వహించిన సాప్ట్బల్ సౌత్ జోన్ తెలంగాణ జట్టుకు ఎంపికైన అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం నుండి ఓరగంటి అక్షయ పాల్గొని తన ప్రతిభను కనబరిచి జాతీయ జట్టుకు రాష్ట్రస్థాయిలో కేరళ పై రెండు మూడు తేడాతో ఎంపికైన సందర్భంగా సాఫ్ట్ బాల్ జిల్లా అధ్యక్షుడు జాదవ్ అనిల్,ఆమె ప్రతిభను మెచ్చి మెరికల్ లాంటి క్రీడాకారులు ఇంకా తయారవ్వాలని ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు కార్యదర్శి గస్కంటి గంగాధర్ అసోసియేషన్ సభ్యులు మోహన్,శ్యామ్,నాగరాజు,శేఖర్ రెడ్డి,అఖిల్,పిడి అభినందనలు తెలిపారు.

## ఉద్యోగ సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** సారంగపూర్ మండలం భీరవెల్లి ఉద్యోగ సంఘ భవనానికి నిధులు మంజూరు చేయించాలని కోరుతూ సోమవారం జిల్లా కేంద్రంలోని డీసీసీ క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావును మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా భీరవెల్లి ఉద్యోగ సంఘం నాయకులు శ్రీహరి రావుకి పూల బొకే ఇచ్చి శాలువతో సన్మానించారు. అధ్యక్షుడు గంగాధర్ రావు మాట్లాడుతూ సంఘ భవనం నిర్మాణం పూర్తి చేయుటకు నిధులు మంజూరు చేయించాలని కోరారు. సంఘ నాయకులు గంగారెడ్డి, లక్కడి శ్రీనివాస్ రెడ్డి, లక్కడి శ్రీదేవి, భాస్కర్ రెడ్డి, గణేష్, నర్సయ్య, లతీఫ్, శ్యామ్ కుమార్ తదితరలు ఉన్నారు.

## లక్ష డప్పులు వెయ్యి గొంతుల విజయభేరి



**ప్రజాపక్షం/సారంగాపూర్:** సారంగాపూర్ మండల కేంద్రంలో మాదిగ,ఉపకులాలు కలిసి మీటింగ్ ఏర్పాటు చేసుకొని ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ లో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమం విజయవంతం చేయాలని మండల కమిటీ తరపున పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగయ్య, సాయెందర్, శ్రీనివాస్, లక్ష్మ ణ్, నరేష్, సుమన్, సాయి, అడేల్లు, రాకేష్, భూమేష్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతు లేకుంటే ఆర్థిక మాంద్యం తప్పదు

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** ప్రపంచానికి అన్న పెట్టే వెన్నెముఖ రైతేనని రైతు లేకపోతే ప్రపంచం ఆర్థిక మాంద్యంతో ఆహార ధాన్యాల కొరతతో ఆకలి చావులు విపరీతంగా పెరుగుతాయని అలాంటి రైతును చిన్నచూపు చూడవద్దని భారతీయ కిసాన్ సంఘం జిల్లా సమావేశంలో కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల క్షేత్ర సంఘటన మంత్రి దోనూరి రాము అన్నారు. సోమవారం మంచిర్యాలలో జిరిగిన జిల్లా సమావేశంకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ, రైతు ఆరుగాలం కష్టపడుతు తన కష్టాన్ని బాధలను నవ్వుతు తాను మాత్రం పస్తులు పడుకుంటున్నాడని ప్రకృతి వైపరిత్యాల నుండి వస్తున్న నష్టాలను ఓపికగా భరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా ఎన్నో కష్టనష్టాలను అధిగమిస్తు ఆ బాధనలను తమ పిల్లలు పడకూడదని ఉన్నత చదువుల కోసం సదూర పట్టణాలకు పంపిస్తున్నారని రాబోయే రోజులలో వ్యవసాయం చేసే వ్యక్తులు దోరకరని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సంఘ్ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, శ్రావణ్‌రావు, ప్రకాష్‌రావు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ హెడ్‌కానిస్టేబుల్ మృతి

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** ఇందల్వాయి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్‌కానిస్టేబుల్ 1312 కిషన్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ డిసెంబర్ 18న ఏజీ ఆస్పత్రిలో అడ్మిట్ కాగా 12న ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. అంత్యక్రియలు సోమవారం గంగస్థాన్ ఫేస్ 2 లో జరిగాయని, అంత్యక్రియలలో టౌన్ ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి, సిఐ మల్లేశం, ఇందల్వాయి ఇన్‌చార్జి ఎస్సై ఎం.సత్యం, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి.షకీల్ పాషా, ఇందల్వాయి పోలీస్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.30 వేలు టౌన్ ఏసీపీ చేతుల మీదుగా అందజేసినట్లు తెలిపారు.

## ఆలిండియా నేషనల్ సాఫ్ట్ బాల్‌లో గోల్డ్ మెడల్ సాధించిన దుడ్డు కీర్తన

**ప్రజాపక్షం/మాక్లూర్:** నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలం ఒడ్యాట్‌పల్లి గ్రామానికి చెందిన దుడ్డు కీర్తన దుడ్డు గంగాధర్, సవితల కుమార్తె. ఇండియన్ నేషనల్‌లో జమ్ము కాశ్మీర్‌లో సాప్ట్‌బాల్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, గ్రామస్తులు కీర్తనను ఘనంగా సన్మానించారు. మరిన్ని విజయాలు సాధించాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ చింతల మోహన్, ఇందూరు వడ్డెన్న, పంగర చిరంజీవి, రమేష్, వినయ్, టి. గంగాధర్, ఒడ్డెన్న, సాయిలు, ప్రవీణ్, ఉన్నారు.

## మృతి చెందిన బాధితునికి రూ.55 లక్షల పరిహారం

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** గల్ఫ్‌లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధితునికి 55 లక్షల పరిహారం యాబ్ లీగల్ సర్వీసెస్ సీఈఓ సలాం పాపినిస్సేరి అందజేశారు. వివరాలిలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండలం జాగిర్యాల్ గ్రామానికి చెందిన గద్దల రాజా 2022 డిసెంబర్ 27న షార్జాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇండస్ట్రియల్ ఏరియాలోని అనధికార స్థంలో రోడ్డు దాటుతుండగా పాకిస్తాన్‌కు చెందిన వాహనదారుడు ఢీ కొట్టాడు. ప్రమాదం జరిగిన వెంటనే గద్దల రాజాను షార్జా అల్ ఖాసిమియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ఆయన మృతి చెందటం జరిగింది. మరణించిన గద్దల రాజాపై రహదారి దాటినందుకు అభియోగం మోపం ద్వారా కేసును ముగించారు. ఆ సమయంలోనే గద్దల రాజా అతని బంధువైన రాజారాం, గద్దల రాజన్న వారసులు యాబ్ లీగల్ సర్వీసెస్ సీఈఓ సలాం పాపినిస్సేరి కేసును అప్పగించటం జరిగింది. రోడ్డు దాటుతున్న పాదదారులను పట్టించుకోకుండా వాహనం నడిపిన పాకిస్తానీ వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యాబ్ లీగల్ సర్వీసెస్ న్యాయవాదులు కోర్టులో కేసు నమోదు చేశారు. సోమవారం నిజామాబాద్ రావటం రాజు కుటుంబానికి డబ్బులు అందజేయటం మాకు ఎంతో ఆనందంగా కలిగించిందన్నారు. యాబ్ లీగల్ సర్వీసెస్ సీఈఓతో పాటు అరబ్ కంట్రీ సంస్థ సభ్యులు షేక్ ఆల్ అజీజ్, అబ్దుల్ రావుఫ్, మునీత్ తదితరులున్నారు.

# సంక్రాంతి సందర్భంగా ముగ్గులు, క్రికెట్ పోటీలు

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:**సంక్రాంతి సందర్భంగా పలు సంఘాలు, రాజకీయ పార్టీలు, వార్డు కౌన్సిలర్లు క్రికెట్, ముగ్గుల పోటీలు నిర్వయించారు. జనగామ పట్టణంలోని 12వ వీవర్స్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వయించారు. విజేతలకు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బనుక శివరాజ్ యాదవ్, టిపిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ పోటీలు నిర్వయించడం అభినందనీయమన్నారు. గెలుపుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయగా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, కాలనీ వాసులు వంగ యుగేందర్, శ్రీరామ్ శ్రీనివాస్, కోడం శ్రీనివాస్, బొంతపల్ల నాగరాజు, బత్తిని వెంకటేష్, బిట్ల చిన్న, బొంతపల్లి చిన్న, బత్తిన శివకృష్ణ, కొండ కిరణ్, పాశికంటి వెంకటేశ్, భోగా నగేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.





17వ వార్డు కౌన్సిలర్ అనిత ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

జనగామ పట్టణంలోని 17వ వార్డు కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వయించారు. ప్రెస్టన్ మైదానంలో అంజనేయ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ఘనంగా జరిగాయి. గెలుపొందిన క్రీడాకారులను బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ జక్కుల అనిత వేణు మాదవ్ మాట్లాడుతూ ప్రతి ఏడాది సంక్రాంతి సందర్భంగా ఆనవాయితీగా క్రికెట్ పోటీలు నిర్వయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ యూత్ అధ్యక్షులు బెజారి కేశవులు, వార్డు ప్రముఖులు కూరపాటి రాజచంద్ర, కందుల రాజు, మాటూరి శ్రీను, పండుగ సాయి, నిమ్మ రాకేష్, కానుగంటి లక్ష్మన్, చిగురు నవీన్, మార్క ప్రవీణ్, చింతకింది నరేష్, సులేఘం రాఘవేందర్, రాగవుల మహేష్, తాళ్ల శ్రీకాంత్, ఉదయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో భోగిమంటలు



**ప్రజాపక్షం/ కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంలో ప్రగతి యువజన సంక్షేమ సంఘం, ప్రగతి స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా భోగి వేడుకలు నిర్వహించారు. తెల్లవారుజామున రావి చెట్టు వద్ద భోగి మంటలు నిర్వహించారు. చిన్నా, పెద్ద తేడా లేకుండా ఉత్సాహంగా ఆటపాటలతో భోగి మంటలను జరుపుకున్నారు. అలాగే ప్రజలు భోగభాగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి యూత్, ప్రగతి స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షులు బాలసాని కుమారస్వామి, పబ్బు అశోక్, సభ్యులు బాలసాని దేవేందర్, పబ్బు సతీష్, ఓదెలు, కుమారస్వామి, సతీష్, చరణ్, రాజేందర్, కరుణ్, లింగమూర్తి, నాగరాజు, జగన్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కమలాపూర్ మండల కేంద్రంలో పంబలవాడ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో భోగి మంటలు నిర్వహించారు.

# నిరుపేదలకు అండగా నిలుస్తున్న సర్వర్ ఫౌండేషన్



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:**నిరుపేద బాధిత కుటుంబాలకు సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ ఎల్లవేళలా అండగా ఉంటుందని సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు అన్నారు. ములుగు జిల్లా జంగాలపల్లి గ్రామానికి చెందిన రేణుకుంట్ల దేవక్క ఇటీవలే అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు సోమవారం వెళ్ళి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు 50 కేజిల బియ్యం అందించారు. బాధితులకు ఆపద సమయంలో సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ ఆసరాగా ఉంటుందని వారన్నారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు మామిడిపెల్లి రమేష్, లావుడ్య సుఖ్రాం, చంటి, అనిల్, అజీజ్ పాషా, మహేష్, శ్రీమాన్, నగేష్, రాజేష్, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

# విద్యుత్ నగర్‌లో భోగి మంటల సంబరాలు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ విద్యుత్తు నగర్ కాలనీవాసులు సోమవారం సాంప్రదాయబద్ధంగా భోగిమంటల ఉత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యుత్ నగర్ కాలనీ ఆలయ ప్రాంగణంలో ఉదయం కాలనీవాసులు మహిళలు, పురుషులు ఎంతో భక్తి శ్రద్ధలతో భోగిమంటల ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ నగర్ కాలనీ అధ్యక్షుడు నల్ల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, ఈ సందర్భంగా మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా విద్యుత్ నగర్ కాలనీ వాసులు సాంప్రదాయ బద్ధంగా క్రాంతి భోగి మంటలు ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ నగర్ కాలనీవాసులు అందరికీ వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులందరూ పాల్గొన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

## మాజీ చీఫ్ విప్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** కార్యకర్తలను, వారి కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హసన్‌పర్తి మండలం బైరాన్ పల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ ములకలపల్లి కుమారస్వామి ఇటీవల మరణించారు. కాగా పార్టీ సభ్యత్వ బీమా చెక్కు రెండు లక్షలు రాగా దాస్యం వినయ్ భాస్కర్ వడ్డేపల్లి ఇంటి వద్ద సోమవారం చెక్కును బాధిత కుటుంబసభ్యులు (కుమారస్వామి భార్య సవితకు) అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు. పార్టీకి బలం కార్యకర్తలే అని, పార్టీని కష్టకాలంలో అంటిపెట్టుకొని ఉన్న వారికి మంచి రోజులు వస్తామని అన్నారు. పార్టీ కార్యకర్తల కష్టసుఖాలు తెలిసే ప్రమాద బీమా సౌకర్యాన్ని ఉచితంగా కల్పించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో హాసన్ పర్తి మండలం అధ్యక్షులు బండి .రజని కుమార్, బైరాన్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ కుందూరు సాంబ రెడ్డి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బైరి మధుకర్ రెడ్డి , పీఏసీఎస్ మల్లారెడ్డి పల్లె సొసైటీ వైస్ చైర్మన్ ములకలపల్లి జయ శంకర్, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు గోగుల శ్రీనివాస్, టీఆర్ఎస్వీ నాయకులు జట్టి. రాజేందర్, నాయకులు పిడుగు రాజేందర్, యాదగిరి, శివకుమార్, యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# 7న లక్షడప్పులు.. వేయి గొంతుల సభను విజయవంతం చేయాలి

## ఎంఎస్‌పిజిల్లా అధ్యక్షుడు సురేందర్‌మాదిగ



**ప్రజాపక్షం / వేలేరు :** ఎస్‌సి వర్గీకరణ అమలును రాష్ట్రాలలోనే చేసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పునిస్తే తెలంగాణముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి దేశంలోనే మొట్టమొదటగా అసెంబ్లీలో ఎస్‌సీవర్గీకరణను అమలు చేస్తానని చెప్పి వివిధరకాల ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్‌లు జారీచేస్తూ ఉద్యోగాలను భర్తీచేయడంవలన నిరుద్యోగులకు అన్యాయం జరుగుతోందని ఎంఎస్‌పి హనుమకొండజిల్లా అధ్యక్షుడు బండారు సురేందర్‌మాదిగ అన్నారు.సోమవారం వేలేరుమండలకేంద్రంలోని అమర వీరుల స్థూపంవద్ద ఎంఎస్‌పి మండలఅధ్యక్షుడు కనుకం రాజయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅథిథులుగా ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు బండారు సురేందర్ మాదిగ,ఎంఎస్‌పి జిల్లా అధికారప్రథినిధి గంగారపు శ్రీనివాస్‌లు హాజరై మాట్లాడారు.తెలంగాణ ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్‌సీవర్గాకరణను అసెంబ్లీలో అమలు చేస్తానని చెప్పి మాదిగలను మోసం చేసిన సంధర్భంగా హైదరాబాద్‌లో ఫిబ్రవరి7న1000గొంతులు,1లక్ష డప్పులతో చేసేమహాప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా సిఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటప్రకారం ఎస్‌సీవర్గీకరణను అమలు చేయాలని కోరారు.కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు బండారు సురేందర్ మాదిగ,ఎంఎస్‌పి జిల్లాఅధికార ప్రథినిధి గంగారపు శ్రీనివాస్,ఎంఎస్‌పి వేలేరుమండలఅధ్యక్షుడు కనుకం రాజయ్య,అధికారప్రథినిధి రామంచ యేసు,ఎంఆర్‌పిఎస్ మండలఅధ్యక్షుడు హనుమకొండ మనోజ్‌కుమార్, నాయకులు జోగు మల్లయ్య,అక్కల శంకర్,కనుకం కరుణాకర్,మోతె కనుకయ్య,కనుకం సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:**రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయం చేసే రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారయ్యిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో రుణమాఫీ కాక, వ్యవసాయ పంట విస్తీర్ణం పెరిగిన రైతుల ఆదాయం మాత్రం అంతకంతకు పడిపోతుందని, అన్ని ప్రాంతాలలో సన్నవడ్లు సేద్యం కాక కొన్ని చోట్ల దొడ్డు వట్లు సేద్యం చేయడం వలన రైతుల బోనస్ నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో 3లక్షలకు పైగా రైతులు దాదాపుగా 47.01 మెట్రిక్ టన్నుల ధాన్యం పండించగా 28.21 దొడ్డు వడ్లు, 18.78 మెట్రిక్ టన్నుల సన్నధాన్యం పండించారని అధికారులు లెక్కలు చెబుతున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం రూ.348 కోట్లను నిలుపుదల చేసిందని, దీనివలన రైతులు అయోమయానికి గురవుతున్నారని, ముఖ్యంగా సన్న, చిన్నకారు రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంది కనుక వెంటనే పెండింగ్‌లో ఉన్న బోనస్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా 2023 సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో 38 శాతం విస్త్రీర్ణంలో 25.05 లక్షల ఎకరాల్లో రైతులు సన్నవడ్లు సాగు చేయగా 2024 సంవత్సరంలో 66.78 లక్షల ఎకరాల్లో 61 శాతం ధాన్యం పండించగా 40.55 శాతం సన్న వడ్లు సాగు చేయగా కేవలం 26.23 శాతం దొడ్డు వడ్లు సాగు చేశారని అధికార లెక్కలు చెబుతున్నాయి. రాబోయే కాలంలో దొడ్డు వడ్ల సాగు ప్రశ్నార్థకంగా మారోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాలెపు శ్రీను, ఆదిరెడ్డి, అమర్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మండల సమ్మయ్య అనారోగ్యంతో ఇటీవలే మరణించగా తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించి, ఆర్థిక సాయం అందించి, ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, కాంగ్రెస్ నాయకులు ఆకోజ్ అశోక్ చారి, మండల రాజు తో పాటు పాల్గొన్నారు.

## సంక్రాంతి అంటేనే సిరులు ఇచ్చే పండుగ

**ప్రజా పక్షం /సుల్తానాబాద్ :** సంక్రాంతి పండుగ అంటేనే ప్రతి ఒక్కరికి సిరులు ఇచ్చే పండుగని వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఐల రమేష్, అధ్యక్షుడు బైరగోని రవి, ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్‌లు అన్నారు. సంక్రాంతి సంబరాలు సందర్భంగా సోమవారం సుల్తానాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా భోగి వేడుకలను నిర్వహించారు. కార్యక్ర మంలో వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు బైరగోని రవీందర్ గౌడ్ కొలిపాక రవీందర్ కొమురవెల్లి భాస్కర్ పెగడ పరుశురాం, కామణి వెంకటేశం, దర్శనాల రామచంద్రం, మల్లేశం, విజయ్, ఎల్లయ్య, చంద్రమౌళి, సిరిపురం రమేష్, తుమ్మ శ్రీకాంత్, కొమరవెల్లి శ్రీనివాస్, కందుకూరి కుమార్ తదితరులు ఉన్నారు.

## ముజీబ్ భాయ్‌కి సన్మానం

**ప్రజాపక్షం/ రామగిరి :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రత్నాపూర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం కల్వచర్లకు చెందిన బాబా మోటార్స్ యజమాని ఎండి ముజీబ్ భాయిని స్థానిక మాజీ 3ఎంపీటీసీ, అయ్యప్ప భక్తుడు ధర్ముల రాజా సంపత్ ఆధ్వర్యంలో భక్తులు ఘనంగా సన్మానించారు. మతసామరస్యానికి ప్రతీకగా ముజీబ్ తనకు తోచిన విధంగా అయ్యప్ప, హనుమాన్, శివ భక్తులకు, ఇతర భక్తులకు అన్న ప్రసాద వితరణకు నిధులు సహకరిస్తాడు. ఇదే క్రమంలో అయ్యప్ప స్వాములు ఇరుముడికి ఆయన హాజరు కాగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు శంకేషి రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మాజీ రైతు బంధు అధ్యక్షులు మ్యాదరవేన కుమార్, కాపరబోయిన భాస్కర్, మండల బీజేవైఎం అధ్యక్షులు కొండు లక్ష్మణ్, స్థానికులు వేగోలపు మల్లయ్య, సందవేణ కుమార్, దామేర శ్రీనివాస్, గుమ్మడి ప్రసాద్, కొండువేణు మాధవ్, దర్ముల సాయి చరణ్, చిదురాల శివ శంకర వరప్రసాద్, మహేష్, బాద్రపు రంగయ్య, రాజన్న, మనిదీప్ ముక్కెర, మేకల రమేష్, బైన సతీష్, సుంక మధుకర్, సోమేష్, కార్తీక్, గుండయ్య ,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి

### రూ.5,016లు అందజేసిన మాజీ సర్పంచ్ ప్రతిమాపివిరావు

### బాద్రపు ప్రశాంత్ అన్నప్రసాద వితరణ



**ప్రజాపక్షం/ రామగిరి :** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామం పంచాయతీ పరిధిలో సోమవారం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో అంగరంగా వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. గురుస్వాములు ప్రకాశం, ఒసిపి–2 విశ్రాంత ఉద్యోగి రమణారెడ్డి, 13 మంది అయ్యప్ప స్వాములు కొండు వేణుగోపాల్, కెక్కర్ల మోహన్, ఏకుల సతీష్, వేగోలపు కుమార్, అబ్బ తిరుపతి, సల్వాల సురేష్, రంజిత్, కేక్కర్ల వెంకటేష్, బబ్లు, గణేష్, రాజేష్, మణికంఠ తదితరులకు ఇరుముడి కట్టారు. గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు బాద్రాపు ప్రశాంత్ రావు అన్న ప్రసాద వితరణ చేయగా, మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పివిరావు రూ.5 వేల నగదును అయ్యప్పలకు అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు శంకేషి రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్,మాజీ ఎంపీటీసీ దర్ముల సంపత్, మాజీ రైతు బంధు అధ్యక్షులు మ్యాదరవేన కుమార్, కాపరబోయిన భాస్కర్, మండల బీజేవైఎం అధ్యక్షులు కొండు లక్ష్మణ్, స్థానికు నాయకులు వేగోలపు మల్లయ్య, సందవేణ కుమార్, దామేర శ్రీనివాస్, గుమ్మడి ప్రసాద్, కొండువేణు మాధవ్, దర్ముల సాయి చరణ్, చిదురల శివ శంకర, వరప్రసాద్, మహేష్, బాద్రపు రంగయ్య, గుండయ్య, ముజీబ్ భాయ్, మెదగొండ రాజన్న, ముక్కెర. మనిదీప్ ముక్కెర, మేకల రమేష్, బైన సతీష్, సుంక మధుకర్, సోమేష్, కార్తీక్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడి సమక్షంలో పెద్ద పల్లి జిల్లా ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ వేయడం జరిగింది. అధ్యక్షులు బండ పెద్ద ఓదెలు, ఉప అధ్యక్షులు ఊట్ల సారయ్య, ప్రధాన కార్యదర్శి బండ సమ్మయ్య,సంయుక్త కార్యదర్శి ఉట్ల పెద్ద ఓదేలు, కార్యదర్శి గడ్డం మారుతిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతూ హైదరాబాదులో జరగబోయే లక్ష డప్పులు వేల గొంతులు సభను విజయవంతం చేసి ఏబిసిడి వర్గీకరణ కావాలని ముఖ్య మంత్రి ఇనుముల రేవంత్ రెడ్డిని మా ఎస్సీ వర్గీకరణను అమలు చేయమని కోరడం జరిగింది. కార్యవర్గ సభ్యులుగా శంకర్, కుమార్, రవీందర్, రవీందర్, వెంకటేష్, భూమయ్య, వేణు, సాగర్, సురేష్, పోషాలు, లింగస్వామి, ప్రసాద్, రాజేష్, శంకర్, సురేష్, సిద్దు, ప్రభాకర్, శ్రీహరి, శ్రీనివాస్, రవీందర్, లింగయ్య, కనకయ్య, చంద్రయ్య, సంతోష్, ఎల్లయ్య, సదిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల నాయకులు అగ్గిమల్లె కొమురయ్య, పుల్లూరి తిరుపతి, ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కౌశిక్‌రెడ్డిని మెంటల్ హాస్పిటల్‌లో చేర్పించాలి

### నియోజకవర్గ ఇంచార్జీ వొడితెల ప్రణవ్




**ప్రజాపక్షం / హుజురాబాద్ :** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని మెంటల్ ఆసుపత్రిలో చేర్పించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితెల ప్రణవ్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రణవ్ మాట్లాడుతూ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన దాడిని ఖండిస్తున్నట్లు పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇలాంటి చిల్లర పనులు ఏ రోజు చేయలేదని అన్నారు. పార్టీ ఫిరాయింపులపై గగ్గోలు పెట్టే ఎమ్మెల్యే తను ఏ పార్టీ నుండి ఫిరాయించి బిఆర్ఎస్‌లో చేరాడో తెలుసుకోవాలని సూచించారు. సంవత్సరం గడుస్తున్న కౌశిక్‌రెడ్డికి అధికారం, మదం ఇంకా తగ్గలేదని, దమ్ముంటే హుజురాబాద్‌లో రాజీనామా చేసి, మళ్లీ గెలవాలని సవాల్ విసిరారు. ఈ సవాల్ స్వీకరించి ఎమ్మెల్సీగా, విప్‌గా ఉన్న సమయంలో హుజురాబాద్ అభివృద్ధికి ఏం చేశారో, గడిచిన సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం అభివృద్ధి చేశామో ప్రజలకు వివరించి ఎన్నికలకు పోదామని తెలిపారు. ఎమ్మెల్యే పదవి పరువు తీస్తున్నాడని అన్నారు. చనిపోతా అంటే ఓట్లు వేసినా హుజురాబాద్ ప్రజల పరువు తీస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బేషరతుగా తక్షణమే ఎమ్మెల్యే సంజయ్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుమల్‌రావుకు డాక్టరేట్ ప్రదానం గ్రామానికి గర్వకారణం



**ప్రజాపక్షం/ సుల్తానాబాద్ :** మండలంలోని నరసయ్య పల్లి గ్రామానికి చెందిన సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ సౌత్ ఇండియా వైస్ చైర్మన్ జూపల్లి తిరుమల్ రావుకు డాక్టరేట్ రావడం గ్రామానికే గర్వకారణం అని నరసయ్య పల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సమాజం పట్ల సేవా భావం కలిగిన తిరుమల్ రావుకు తాను చేసిన సేవా కార్యక్రమాలకు గాను తమిళనాడులోని హోసూర్‌లో గల ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రధానం చేసిన విషయం విధితమే. ఈ సందర్భంగా నరసయ్య పల్లి గ్రామానికి చెందిన వ్యక్తికి తొలిసారి డాక్టరేట్ రావడంతో గ్రామంలో గ్రామానికి చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి తిరుమలరావును శాలువలతో ఘనంగా సత్కరించి అభినందించారు. పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ నిరుపేదలకు సహాయ సహకారాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి గ్రామానికి మంచి పేరు తీసుకురావడం ఎంతో ఆనందంగా ఉంది అని అన్నారు. గ్రామానికి చెందిన యువతకు తిరుమల్ రావు ఆదర్శంగా నిలుస్తున్నారని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, మేకల సంపత్, మధ్యల తిరుపతి, పేరాల అశోక్ రావు, కారోబార్ సంపత్, మాజీ ఉపసర్పంచ్ తిరుపతి, రంగారావు, దుగ్యాల వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాన్సువాడ అభివృద్ధి కోసం నిధులు తెచ్చిన ఘనత పోచారందే



**ప్రజాపక్షం / బాన్సు వాడ :** బాన్సువాడ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు గత ప్రభుత్వంలోమాజీ స్పీకర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కష్టపడి నిధులు తీసుకరావడంలో ఆయన కృషి ఎంతో ఉందని కాంగ్రెస్ నాయకులు అంజిరెడ్డి, కాలేక్ అన్నారు. సోమవారం బాన్సువాడ పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆదివారం ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను వారు ఖండించారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఏ బహిరంగ సభలోనైనా గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతోనే బాన్సువాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని బాహాటంగా చెప్పారని, నియోజకవర్గ ప్రజల సంక్షేమంతో పాటు మరింత అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. గత 47 సంవత్సరాలుగా రాజకీయంలో ఉన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీలు మారారు తప్ప ఎక్కడ స్వార్థ రాజకీయం కోసం కాదనే సంగతి ఎమ్మెల్సీ కవిత గుర్తుంచుకోవాలన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వంలోని గురుకుల విద్యార్థులకు మెస్ కాస్మెటిక్ చార్జీల పెంపు**

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజల సంక్షేమంతోపాటు అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం పనిచేస్తున్నారని జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్ అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ శాఖ మంత్రిగా, స్పీకర్‌గా పని చేసిన అనుభవంతో పాటు సీనియర్ నాయకునిగా ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారన్నారు. రాష్ట్రంలో గురుకులాలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మెరుగైన విద్యతోపాటు నాణ్యమైన భోజనాన్ని అందించడం కోసం మెస్ చార్జీలను, విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీలను పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. ఎమ్మెల్సీ కవిత మరోసారి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ శ్రేణులు సహించరనే సంగతి మరిచిపోవద్దన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంగం గంగాధర్, కాంగ్రెస్ నాయకులు అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్లు నార్ల రవిందర్ గుప్తా, ఎజాస్, గోపాల్‌రెడ్డి, మోహన్ నాయక్, దాసరి శ్రీనివాస్, మాసాని అశోక్ రెడ్డి, షాహెబ్, అఫ్రోజ్, వాహబ్, రహీం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**ప్రజాపక్షం/మంథని:** మంథని నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, సంక్రాంతి పండుగను ప్రశాంత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కోరారు. సిరులు కురిపించే సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని, బిన్నత్వంలో ఏకత్వం మాదిరిగా దేశంలో జరుపుకునే అతిపెద్ద పండుగల్లో మకర సంక్రాంతి పండుగ ఒకటన్నారు. రుతువులు మారే క్రమాన్ని తెలిపే అత్యంత ముఖ్యమైన పర్వదినం మకర సంక్రాంతి అని,రైతులకు పంటి చేతకందిన తర్వాత వచ్చే మొదటి పండుగ అని, తెలంగాణలో ఈ పండుగకు ఒక ప్రాధాన్యత ఉంటుందని, మన సంస్కృతి సంప్రదాయాలకు సంక్రాంతి ప్రతీకగా నిలుస్తుందన్నారు. నియోజకవర్గ ప్రజలకు బోగి, సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలను ఈ సందర్భంగా తెలిపారు.

## కన్నుల పండువగా భోగి మంటలు

**ప్రజాపక్షం/మంథని:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మొదటి రోజు భోగి పండుగ సందర్భంగా మంథని పట్టణ ప్రజలు బోగి మంటలు వేసుకుని ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. సోమవారం మంథని పట్టణంతో పాటు ఆయా గ్రామాల్లో భోగి మంటలు వేసుకున్నారు. పట్టణంలోని రాజీవ్‌నగర్ వాసులు ప్రధానకూడలిలో భోగి మంటలు వేసుకున్నారు. సంప్రదాయబద్దంగా జరుపుకునే భోగిమంటల్లో ఆవుపేడతో చేసిన పిడకలతో తయారు చేసిన దండలను చిన్నారులు భోగిమంటల్లో వేసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా కాలనీవాసులు పాల్గొన్నారు.

